


గురువారం | 25 | ఏప్రిల్ | 2024 పేజీలు: 6

# కెసిఆర్ పర్యటనకు మున్సిపల్ చైర్మన్ వర్గం దూరం

**కాంగ్రెస్లో చేరేందుకు బిఎల్ఆర్ అడ్డుపడుతున్నాడు**
**అనటం అవాస్తవం**
**రెండు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం**



5



# పార్లమెంట్ ఎన్నికల్లో బలం ఇస్తే.. కాంగ్రెస్ మెడలు వంచుతం

## మాజీ సీఎం కేసీఆర్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి బలం ఇస్తేనే..కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చి హామీలను అమలు చేయిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.బస్‌యాత్రలో భాగంగా బుధవారం మిర్యాలగూడలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి బలం ఇస్తేనే.. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చి హామీలను అమలు చేయిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బస్‌యాత్రలో భాగంగా బుధవారం సూర్యాపేట మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తమంటున్నరు. కేసీఆర్‌ను తీసుకుపోయి చర్లపల్లి జైలులో వేస్తమంటరు. జైళ్లకు.. తోకమట్టకు కేసీఆర్ భయపడుతడా? అట్ల భయపడితే తెలంగాణ వచ్చేదా? 15 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణను తెచ్చాం. ఈ రోజు నిన్ను జైలులో వేస్తాం. నీ పేగులు తీసి మెడలో వేసుకుంటం. నీ గుడ్లుపీకి గోళీలు ఆడుతం.. ఇదా ఓ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన భాషా. మిమ్మల్ని పండపెట్టి తొక్కుతం ఇదే భాషనా ? ఓ ముఖ్యమంత్రి నుంచి ఆశించేది ఇదేనా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇదేనా ముఖ్యమంత్రి మాట్లాడే భాషా.**

15 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ సాధించిన వ్యక్తి.. 10 సంవత్సరాలు తెలంగాణను ప్రజలను కులం, మతం, వర్గమనే బేధం లేకుండా అన్నివర్గాల ప్రజలను బ్రహ్మాండంగా చేసిన వ్యక్తిని పట్టుకొని.. నీ గుడ్లు పీకుతా.. నీ పేగులు మెడలో

..మిగతా 2లో

# అదనపు బ్యాలెట్ యూనిట్ల కోసం చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**



నల్లగొండ ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి): పోస్టల్ బ్యాలెట్, సెక్టోరల్ అధికారుల శిక్షణ, అదనపు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయవలసి వస్తే తీసుకోవాల్సిన చర్యల పై సహాయ రిటర్నింగ్ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో లోకసభ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చివరి రోజు నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. అంతకు ముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజైన బుధవారం ఎక్కువ మొత్తంలో నామినేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు, జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, చిన్న చిన్న విషయాలలో ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండి వివరాలు ఇవ్వాలని, ప్రత్యేకించి 3 గంటలకు, 5 గంటలకు ఇచ్చే వివరాలు పూర్తి కక్షితమైనవిగా ఉండాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన

..మిగతా 2లో

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.**
**నిబంధనల ప్రకారం నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియ.**
**ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగానికి అవసరమైన బృందాలను సన్నద్ధం చేయాలి.**
**ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు.**
**ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా ప్రణాళికా చర్యలు.**



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్.సజావుగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్,ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని,బ్యాలెట్ పేపర్ ముద్రణ,హెూం ఓటింగ్,ఓటర్ స్లిప్పుల పంపిణీ,పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

..మిగతా 2లో



## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లతా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ఓటర్ స్లిప్పులు పంపిణి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి దృష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని,జిల్లాలో వెబ్ కాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు అందచేయాలని,మిగిలిన పోలింగ్ కేంద్రాలలో సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం వద్ద ఇబ్బందులు రాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్.ఓ.కార్యాలయం బయట,లోపల గడియారం ఏర్పాటు చేయాలని,ఏప్రిల్ 25 మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చిన ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా నిర్వహించాలని అన్నారు. ఖచ్చితమైన కారణాలు ఉంటే మాత్రమే నామినేషన్ తిరస్కరణ చేయాలని అన్నారు. నామినేషన్ స్క్రుటిని ప్రక్రియ ముగిసిన తర్వాత ఆమోదించిన నామినేషన్ వివరాలు హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు.

ఏప్రిల్ 29 నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటిలో ఉన్న అభ్యర్థుల వివరాలను హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు.పోటిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు,సీనియర్ సిటిజన్లు,పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ సిబ్బంది వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు.ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు,సీనియర్ సిటిజన్ల ఓటు హక్కు వినియోగాయానికి అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని,పక్కా షెడ్యూల్ రూపోందించి అట్టి సమాచారం రాజకీయ పార్టీలకు అందించాలని అన్నారు.ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని,పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్దం చేయాలని అన్నారు.మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని,అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని,ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఏదేని పనిచేయకపోతే వెంటనే రిజర్వ్ లో ఉన్న ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సిద్ధంగా ఉండాలని అన్నారు.పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై అందించే నివేదికలు పక్కాగా ఉండాలన్నారు.ఎన్నికల నేపథ్యంలో వచ్చే ఫిర్యాదులు సత్వరమే పరిష్క రించేలా చూడాలని అన్నారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావు ,జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక ,బిఎస్ లతా, జెడ్పిసిఈఓ అప్పారావు, ఆర్డీవో మధుసూదన్ రాజ్, డీఎఫ్ఓ రూపేందర్ సింగ్,డిపిఓ సురేష్,డి పి ఆర్ ఓ రమేష్ కుమార్,కలెక్టరేట్ ఏవో మధుసూదన్ రెడ్డి ఎన్నికల సూపర్డెంట్ శ్రీనివాసరాజు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బలం ఇస్తే..
# కాంగ్రెస్ మెడలు వంచుతం

**మొదటి పేజీ తరువాయి...**

వేసుకుంటా. నిన్ను జైలులో వేస్తా ఇదా మాట్లాడాల్సిన భాషా. ప్రజలు ఆలోచన చేయాలి. అన్నీ అబద్ధాలు చెబుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి..బోగస్ మాటలు చెబుతూ..ఇచ్చిన హామీలను ఎగవెట్టి..ఆరు హామీలకు పంగనామం పెట్టి.ఈ రోజులు చేతులు ఎత్తేసి అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నరు.ఎంత మంచిగ నీరు వస్తుండే నాగార్జున సాగర్లో.ఎంత బ్రహ్మాండంగా పండుతుండే.మాకు చాలా సంతోషంగా ఉంటుండే.18 పంటలు పండించాం సాగర్ కింద.చివరి భూములకు కూడా నీళ్లు ఇచ్చాం.కృష్ణలో నీళ్లు తక్కువైనా కాళేశ్వరం నీళ్లు తెచ్చి.మూసీ నదిలో వేసి.ఉదయసముద్రానికి తీసుకువచ్చి. పెద్దదేవులపల్లి రిజర్వాయర్కి కలపాలి.శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజలకు కరువు ఉండకూడదని ప్రణాళికలు రూపొందించాం.కానీ, ఇవాళ అన్నీ బంద్.

### కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తామంటున్నరు.

కేసీఆర్ ఆనవాళ్లు తీసేస్తాం అంటున్నరు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుణ్యమా అని మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఆయనను గౌరవించాలని.. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తులో హిమాలయమంత అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్లో పెడితే.. మొన్న జయంతి రోజున ముఖ్యమంత్రి..మంత్రులు ఎవరూ పోలేదు.ఆ మహనీయుడికి ఒక్క దండ వేయలేదు.గేట్లకు తాళం వేశారు.వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు దిక్కుమాలిన ప్రభుత్వం అంటూ తిట్టుకుంటూ వెళ్లారు.ఇవన్నీ అడ్డగోలు మాటలు..నిందలు.. అవసరమైన కథలు చెబుతున్నరు తప్ప న్యాయం చేసే పరిస్థితి లేదు. ఇవాళ ప్రజలకు, కాంగ్రెస్కు పంచాయితీ పడ్డది. ప్రజల పక్షాన గట్టిగా కొట్లాడేటటువంటి పంచాయితీ పెద్ద కావాలి.ఆ పంచాయితీ పెద్ద ఎవరు కేసీఆరేనా? బీఆర్ఎస్ పార్టీయేనా? నిన్ననే అన్ని విషయాలు చెప్పాను.తప్పకుండా మళ్లీ మన రాజ్యమే వస్తది. అందులో అనుమానం లేదు. ఎవడూ ఆపలేడు. బ్రహ్మాండంగా తెలంగాణ.. మనం కలగన్న బంగారు తెలంగాణ అయ్యేదాక మనం అద్భుతంగా తీసుకుపోవాలి అన్నారు.

### తెలంగాణ ఒకనాడు సొంతరాష్ట్రంగా బతికింది

మోసం తో ఆంధ్రాలో కలిపిండ్రు.కోట్లాడి తెచ్చుకుని ఎవరి ఊహలకు కూడా అందకుండా





రాష్ట్రాన్ని బాగుచేసుకున్నాం అన్నారు.తుంగతుర్తి సూర్యాపేట కోదాడ ప్రాంతాల్లో చెరువులు నీళ్లులేక నాడు ఎండేవి.మనం వచ్చినంక ఈ ప్రాంతంలో 2.5 లక్షల ఎకరాలకు నీళ్లు తెచ్చుకున్నామ్.అభివృద్ధి చేసుకున్నాం

జిల్లా తెచ్చుకున్నాం.మాజీమంత్రి జగదీష్ రెడ్డి నాయకత్వం లో సద్దుల చెరువు ముద్దుల చెరువుగా చేసుకున్నాం..తండాలను పంచాయితీలను చేసుకున్నాం.. దళిత బంధు ఇచ్చుకున్నాం.మనం కేవలం1.8 శాతం ఓట్లతో మాత్రమే..ఓడినం.కానీ అలివిగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ మనలను మోసం చేసింది.. కరెంటు మాయమైంది. రైతుబంధు రైతుబీమా వుంటదో పోతదో తెల్వది.

ముప్పై ఏండ్లు మూసి మురికి నీళ్ళు కాంగ్రెస్ పార్టీ నేతలు తాగిస్తే, మనం మిషన్ భగీరథ తెచ్చి మంచి నీరు ఇచ్చాం.ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం తో ఇప్పడివరకు 225 మంది రైతుల ఆత్మహత్యలైనాయి.పండించిన పంటలు కొనచేతగాట్లే ఈ ప్రభుత్వానికి.డిసెంబర్ 9 నాడు రొండు లక్షలు మాఫీ అన్నడు చేసిండా..? అంటూ కేసీఆర్ ప్రశ్నించారు.బిఆర్ఎస్ హయాం లోఅన్నీ అభివృద్ధి చేసుకున్నాం.కేసీఆర్ పక్కకు పొంగనే కట్కా బంజేసినట్టు నీళ్లు బందు అయితయా.? కరెంటు బందయింది.ఉత్తమ్నకుమార్ రెడ్డి కి చేతగాక కేఆరంబీకి ప్రాజెక్టును కేంద్రానికి అప్పగించింద్రు.ఎక్కడ పండుకున్నావు ఉత్తమ్..ఆంధ్రోళ్లు టెల్ పాండ్ నుంచి నీళ్లు దోసుక పోతున్నారంటూ దుయ్యబట్టారు.పేద ప్రజలకు సంక్షేమం బంధు రంజాన్ బట్టలు బంధు చేసింద్రు,

### గురుకుల పాఠశాల్లో తిండి సరిగా పెడుతాలేరు.

వందకు పైగా విద్యార్థులు అస్వస్థకు గురయింద్రు కొందరు చనిపోయింద్రని కేసీఆర్ అవేదన వ్యక్తం చేశారు.పాలోళ్ల నడుమనో పడనోని నడుమనో అన్యాయం చేసినోని తోనో ఊల్లె పంచాతి పడితే పెద్దమనిషిని కోరుకుంటారు కదా

అట్లనే ఇయ్యాల హామీలు ఇచ్చి ఎగ్గొడుతున్న కాంగ్రెస్ తోని తెలంగాణ ప్రజలకు పంచాతి వచ్చింది..మరి ఎవరు తెంపాలే కదా ఈ పంచతి.మరి మీ తరఫున కొట్లాడే పెద్దమనిషి ఎవరు..?(కేసీఆర్ కేసీఆర్ ప్రజలనుండి స్పందన).తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామిలను సాధించాలంటే బీఆర్ ఎస్ ను లోకసభలో గెలిపించాలి మీ తరఫున నేను కొట్లాడుతా అంటూ కేసీఆర్ ప్రజలకు హామీ ఇచ్చారు.

### ఈ ప్రేమను జీవితాంతం మరిచిపోలేను.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్కు బలం ఇస్తే అది తెలంగాణ ప్రజల బలం అవుతుంది.తెలంగాణ ప్రజల శక్తి అవుతుంది.మీ తరఫున ప్రభుత్వం మెడలు వంచగలుగుతం.ఇవాళ మీరు చూపించిన ప్రేమ,పలికిన స్వాగతం నా జన్మలో మరిచిపోను.ఇంత అద్భుతంగా ఏర్పాట్లు చేసినందుకు సంతోషం.కానీ, మే 13వ తేదీ వరకు ఇదే ఉత్సాహం కొనసాగించి పార్లమెంట్ ఎన్నికల్లో కృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలి.పది పన్నెండు ఎంపీలు గెలిస్తే తెలంగాణలో భూమి ఆకాశం ఒకటి చేసినంత పోరాటం చేస్తానని మనవి చేస్తున్నా.మీరు ఇచ్చే బలంతోనే కేసీఆర్,బీఆర్ఎస్ పోరాటం చేయగలుగుతుంది. న్యాయం చేయగలగుతరు.న్యాయం చేయగలుగుతరు.ఈ కాంగ్రెస్ మెడలు వంచగలుగుతరు.రైతులకు న్యాయం జరుగుతుంది.కరెంటు సక్కగ వస్తది.కాబట్టి దయచేసి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కృష్ణారెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అందరినీ కోరుతున్న అన్నారు.

# అదనపు బ్యాలెట్ యూనిట్ల కోసం చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

నివేదికలు సకాలంలో పంపించడం పై దృష్టి సారించాలని, ఈవీఎంల రాండమైజేషన్, పోలింగ్ సిబ్బంది ఎన్నికల పరిశీల కుల సమక్షంలో నిర్వహించే రాండమైజేషన్, పోలింగ్ రోజు నిర్వహించే మాక్ పోల్, పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయంలో అన్ని నివేదికలు పంపించాలని, ప్రత్యక్షేపించి ఫిర్యాదులకు సంబంధించి తక్షణమే నివేదికలను సమర్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్, అదేవిధంగా పోలింగ్ కు ముందు రోజు తర్వాత రోజు వచ్చే వ్యతిరేక వార్తల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. డిప్యూటీ సీఈవోలు సర్ఫరాజ్ అహ్మద్, లోకేష్ కుమార్ లు






ఆయా అంశాలపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీదేవి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ఎండి అబ్దుల్ మాలిక్ నామినేషన్

కోదాడ టౌన్ ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి): స్వతంత్ర నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ఎండి. అబ్దుల్ మాలిక్ బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాలిక్ పటేల్ మాట్లాడుతూ ఇండిపెండెంట్ గా ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని, ప్రజలు యువతకు అవకాశం ఇవ్వాలని, నేటి రాజకీయాలలో యువకుల ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు.గత కొన్ని ఏండ్లుగా నల్లగొండ ఎంపీలుగా పాలించిన పాలకులు ఎటువంటి అభివృద్ధి చేయకుండా, కేవలం తమ రాజకీయ పబ్బం గడపడానికి మాత్రమే ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాంతాన్ని వాడుకున్నారని, అటువంటి నాయకులకు ప్రజలు చరమగీతం పాడి... ప్రజా సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన నాలాంటి యువకుడినీ





ఆశీర్వదించి పార్లమెంట్లకు పంపించాలని అన్నారు. కార్మిక, కర్షక, రైతులు,పేద ల పక్షాన పార్లమెంటులో తన గళం వినిపిస్తానన్నారు.గత కొంతకాలంగా కేవలం ప్రజలను ఓట్లు వేసే యంత్రాలుగా చేసి ఎటువంటి అభివృద్ధి లేకుండా అవినీతి అక్రమాలకు అడ్డాగా మార్చాని, బిఆర్ఎస్, కాంగ్రెస్ , బిజెపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.నాలం రాజన్న,సీతా రామ రాజు, అరిఫ్ , రామకృష్ణ



కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు.

నాగారం ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి.

నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామ మాజీ సర్పంచ్ శోభ తో పాటు పలువురు 100 కుటుంబాలు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. ప్రతి ఒక్కరూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన కోరారు. దేశంలో ఈసారి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య మండల నాయకులు జనార్ధన్ పాశం యాదవ రెడ్డి.కన్నెబోయిన వెంకట బిక్షం.గుంటకండ్ల అశోక్ రెడ్డి .నరసింహారెడ్డి. దశరథ.వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ఎండి అబ్దుల్ మాలిక్ నామినేషన్..

కోదాడ టౌన్ ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి)

స్వతంత్ర నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ఎండి. అబ్దుల్ మాలిక్ బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాలిక్ పటేల్ మాట్లాడుతూ. ... ఇండిపెండెంట్ గా ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని, ప్రజలు యువతకు అవకాశం ఇవ్వాలని, నేటి రాజకీయాలలో యువకుల ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు.గత కొన్ని ఏండ్లుగా నల్లగొండ ఎంపీలుగా పాలించిన పాలకులు ఎటువంటి అభివృద్ధి చేయకుండా, కేవలం తమ రాజకీయ పబ్బం గడపడానికి మాత్రమే ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాంతాన్ని వాడుకున్నారని, అటువంటి నాయకులకు ప్రజలు చరమగీతం పాడి... ప్రజా సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన నాలాంటి యువకుడినీ ఆశీర్వదించి పార్లమెంట్లకు పంపించాలని అన్నారు. కార్మిక, కర్షక, రైతులు,పేద ల పక్షాన పార్లమెంటులో తన గళం వినిపిస్తానన్నారు. గత కొంతకాలంగా కేవలం ప్రజలను ఓట్లు వేసే యంత్రాలుగా చేసి ఎటువంటి అభివృద్ధి లేకుండా అవినీతి అక్రమాలకు అడ్డాగా మార్చాని, బిఆర్ఎస్, కాంగ్రెస్ , బిజెపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.నాలం రాజన్న,సీతా రామ రాజు, అరిఫ్ , రామకృష్ణ

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్



కోదాడ టౌన్ ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి): కోదాడ,ఏప్రిల్ 24:అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్) ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించబడుతున్న ఉచిత పాలిటెక్నిక్ ప్రవేశ శిక్షణ కేంద్రానికి ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనా కేంద్రం (ఆస్క్) వారు అందిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ కేంద్రంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.మీ బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునే బాధ్యత మీ పైనే ఉందని,ఉచిత శిక్షణ అని తక్కువ అంచనా వేయకుండా శిక్షణ వారు ఇస్తున్న శిక్షణను క్రమశిక్షణతో విని మంచి ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. విద్యార్థులకు ఈ సమయం చాలా విలువైనది ఈ సమయంలో మీరు ఎటు అంటే అటువైపు ప్రయాణించే వయస్సు కావున చరవాణిలకు దూరంగా ఉండాలని ఆన్ లైన్ ఆటలకు స్వస్తి పలకాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు,కోర్సు డైరెక్టర్ ఎలమర్తి శౌరి,ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చేకూరి రమేష్,అమరబోయిన వెంకటరత్నం,శ్రీకాంత్,జార్జి,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.











## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

తిరుమలగిరి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతరం మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ వేముల బాలరాజ్ తెలిపారు బుధవారం నాడు విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ సెకండియర్ లో చల్ల కళ్యాణి 969 మార్కులు బైపిసి లో కుటికంటి సౌమ్య 856 సీఈసీ లో సున్నపోతు నిహారిక 771 మార్కులు సాధించారని అలాగే ప్రథమ సంవత్సరంలో ఏలూరు రోహిత్ ఎంపీసీ 448 మార్కులు బైపిసి లో మందుల రేష్మ 417 మార్కులు సీఈసీలు బెల్లి అంజలి 343 మార్కులు సాధించారని ఫలితాలలో ప్రథమ స్థానంలో మార్కులు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ వేముల బాలరాజు మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

# కార్మిక పక్షపాతి జహంగీర్ కే ఓటు వేయాలి

బజారు హమాలీలతో మాట్లాడుతున్న బందారు రవి.

ఆలేరు, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంటు ఎన్నికలలో కార్మిక పక్షపాతి, సిపిఎం పార్టీ తరపున భువనగిరి పార్లమెంటుకు స్థానానికి పోటీ చేస్తున్న జహంగీర్ కి ఓటేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బందారు రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆలేరు పట్టణంలోని బజారు అమాలి కార్మికులతో ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసిన జహంగీర్ కు కార్మికులు, కర్షకులు ఓటు వేయాలని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కార్మిక వర్గం తమ ఓట్లను నిరంతరం కార్మిక వర్గ ప్రయోజనా కోసం కృషిచేసిన ఎండి జాహంగీర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఎర్రజెండా పార్టీలు మానవత్వాన్ని కోరుకుంటాయని, సమానత్వమే కాపాడతాయని, రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తారని గుర్తు చేశారు. కార్మిక పక్షపాతి అయిన జహంగీర్ ను గెలిపించుకోవలసిన అవసరం కార్మికులకు ఉందని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద శక్తులను, అవకాశవాదశక్తులను కార్మికులు బుద్ధి చెప్పవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్, సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, సిఐటియు పట్టణ కార్యదర్శి మొరిగాడి రమేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నా రాజేష్, వడ్డేమాన్ బాలరాజు, అంగిరేకుల సత్యనారాయణ, ప్రభాకర్, వెంకటేష్, రవి, మల్లేష్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కందుల నాగరాజు తదితరులు ఉన్నారు.



# బేతవోలులో రైస్ మిల్లును తనిఖీ చేసిన తహసిల్దార్

మండల పరిధిలోని బేతవోలు ఆంజనేయస్వామి రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న తహసిల్దార్ ధ్రువ కుమార్



చిలుకూరు : ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) :మండలంలోని బేతవోలు గ్రామంలో ఆంజనేయ రైస్ మిల్లును బుధవారం తహసిల్దార్ ధ్రువ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం రైస్ మిల్లును నడిపించాలని సూచించారు. రైస్ మిల్లులోని నిల్వల రికార్డులు ఆయనను పరిశీలించారు. అనంతరం బేతవోలు, పోలేని గూడెం గ్రామంలోని రేషన్ షాపులను ఆయన పరిశీలించి స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. బేతాళుడు గ్రామంలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మంత్రి ప్రగడ సీతారామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశమైన నాయకులు.



ఆలేరు, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ గురువారం ఆలేరు పట్టణంలో నిర్వహించే మహా ర్యాలీ కార్యక్రమం పై బుధవారం ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి ఎజాజ్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు.

ర్యాలీని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని, దుర్గమ్మ దేవాలయం నుండి రైల్వే గేట్ వరకు కొనసాగి దుర్గమ్మ దేవాలయం నుండి రైల్వే గేట్ వరకు కొనసాగే ట్రాలీకి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పార్లమెంటు ఇన్చార్జి, మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. ర్యాలీని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పార్టీ మండల, పట్టణ, గ్రామ శాఖ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోకు, పిఏసిఎస్ డైరెక్టర్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి, విజయ్, మాజీ ఎంపీటీసీ ఎండి జైనుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్ చింతల పని సునీత శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, భాస్కర్, చందు తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

తిరుమలగిరి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ వేముల బాలరాజ్ తెలిపారు బుధవారం నాడు విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ సెకండియర్ లో చల్ల కళ్యాణి 969 మార్కులు బైపిసి లో కుటికంటి సౌమ్య 856 సీఈసీ లో సున్నపోతు నిహారిక 771 మార్కులు సాధించారని అలాగే ప్రథమ సంవత్సరంలో ఏలూరు రోహిత్ ఎంపీసీ 448 మార్కులు బైపిసి లో మందుల రేష్మ 417 మార్కులు సీఈసీలు బెల్లి అంజలి 343 మార్కులు సాధించారని ఫలితాలలో ప్రథమ స్థానంలో మార్కులు పొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు

## శుక్రవారం నాడు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ





చిలుకూరు : ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి): కోదాడ-జడ్చర్ల రహదారిపై మండల పరిధిలోని కవిత జూనియర్ కళాశాల దగ్గరలో నూతనంగా నిర్మించిన శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం శుక్రవారం నాడు అన్నట్లుగా ఆలయ మఠాధిపతులు పమ్మి బ్రహ్మయ్య చారి బుధవారం విలేకరులకు తెలిపారు. ఉదయం నుండి మంగళ తోరణం, విగ్నేశ్వర పూజ, నవగ్రహ తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉన్నట్లుగా తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం అన్నదాన కార్యక్రమం ఉన్నట్లుగా తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఇంటర్‌లో మెరిసిన గిరిజన ఆణిముత్యం



కొండ మల్లేపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండలం గుర్రపుతండ గ్రామపంచాయతీ పరిధిలోని పన్నితండకు చెందిన రామావత్ శ్రీను ద్వితీయ కుమారులు రామావత్ మహేష్ బుధవారం రోజు వెలువడిన ఇంటర్ ద్వితీయ వార్షిక పరీక్షల్లో 969 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్నారు.

హైదరాబాద్ లోని నవీన జూనియర్ కాలేజీ లో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 969 తెచ్చుకున్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన మహేష్ తల్లిదండ్రులు తాపీ మేస్త్రి పని చేసుకొని తమ కుమారుని చదివించారు. త్వరలో జరిగే జేఈఈ అడ్వాన్స్ లో మంచి ర్యాంకు తెచ్చుకొని ఐఐటీలో చదవడమే తన లక్ష్యమని మహేష్ తెలిపారు.

అత్యధిక మార్కులు తెచ్చుకున్న మహేష్ ను తండావాసులు అభినందించారు.


## మూడోసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



ఆలేరు, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి మూడోసారి కేంద్రంలో అధికారంలో రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత పది ఏళ్లలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో, దేశంలో పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి చేసిందని అన్నారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం, లిక్కర్ దాందా తో పలు అవినీతి పనులు చేసే ప్రజల సొమ్ము దోచుకున్నారని, అసెంబ్లీ ఎన్నికలలో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రజల ఆదరణ కోల్పోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికలలో ఒక్క సీటు రాదని అన్నారు. నాలుగు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 సంక్షేమ పథకాలు ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రైతుల రుణమాఫీ, పేదలకు 5 లక్షల నగదు సాయం, ఉద్యోగాల నోటిఫికేషన్ ఇలా చెప్పుకుంటూ పోతే పలు సంక్షేమ పథకాలు ఇప్పటికీ అమలు చేయలేదని, హామీల అమలుపై కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. ఎన్నికల అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూలిపోయే ప్రమాదంలో ఉందని అన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నందా గంగేష్, జిల్లా కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్, తునికి దశరథ, ప్రధాన కార్యదర్శిలు కళ్లెం రాజు, వడ్డేమాన్ నరేందర్, బోడ పట్ల రాజు, ద్వారపు రమణ స్వామి తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మన్నెం రంజిత్ యాదవ్



పెద్దవూర ఏప్రిల్ 24( ప్రజా జ్యోతి) మండలకేంద్రంలోని పెద్దవూర మల్లికార్జున ఫంక్షన్ హాల్లో తెప్పలమడుగు గ్రామ వాస్తవ్యులు అయిన ఐతబోయిన సైదులు గౌడ్ పద్మ కుమారుడు గణేష్ గౌడ్-స్వాతిక ల వివాహానికి హాజరయ్యి నూతన దంపతులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ వారితోపాటు జానపాటి లక్ష్మణ్ యాదవ్, మాజీ సర్పంచ్ కుంటి గొర్ల చెన్నయ్య, దండిగ సైదులు యాదవ్,వార్డు మెంబర్ తరి పెద్ద నాగయ్య, ఐతబోయిన పాపయ్య గౌడ్, కుంటిగొర్ల రాజశేఖర్, కోట అంజి, కుంటిగొర్ల రవి, ఐతబోయిన యాదయ్య గౌడ్, తరి కృష్ణయ్య, పసుల హరీష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చందూరు,ఏప్రిల్,24(ప్రజాజ్యోతి): చందూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని వాటర్ ట్యాంక్ చౌరస్తా వద్ద గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాంధీజీ ఫౌండేషన్ ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రజలందరూ ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎండలు ఎక్కువ ఉన్నందున చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆకలి వేస్తే అన్నం,దాహం వేస్తే నీరు, ఆపదలో ఉన్న వాళ్లను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ మాట్లాడుతూ డాక్టర్ కోడి శ్రీనివాసులకు ఇలాంటి ఆలోచన రావడం చాలా గొప్ప విషయం అన్నారు.ప్రతి నెల 20 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందిస్తూనే,సమాజ అవసరాల మేరకు మంచి కార్యక్రమాలు చేపడుతున్న గాంధీజీ ఫౌండేషన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భూతరాజు వేణు, గజ్జల కృష్ణారెడ్డి, భీమనపల్లి శేఖర్, బ్రహ్మం, ఐతరాజు మల్లేష్, నలపరాజు సతీష్, శిరంశెట్టి శ్రీధర్ బాబు, చిట్టిపోలు మహేష్, మందడి శంకర్ రెడ్డి ,బోడ వెంకటేశం, జానయ్య, ముజ్జు, చెరిపెల్లి సాయి, జూలూరు వెంకటేశం, తిరందాసు నందు, సాదక్, సరికొండ వెంకన్న, బుషిపాక యాదగిరి, సైదులు, పాలకూరి కిరణ్, నల్ల సత్యం, అక్బర్, కారింగు రవి, భూతరాజు శ్రీకాంత్, రావిరాల రాజు, అమృతం, తదితరులు పాల్గొన్నారు.



## మెరిసిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గల ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు బుధవారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అధిక మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రతిభ చాటారు.

ఎస్టీ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఈ సరిత ఎంపీసీలో 978, ఎన్ స్వైనీ బైపీసీలో 966, ప్రథమ సంవత్సరంలో ఆర్ ప్రవళిక ఎంపీసీలో 453. ఎస్టీ గురుకుల బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ఆర్ దివ్య బైపీసీలో 903, శ్రీకాంతి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో ఎస్ శివ 822, ప్రథమ సంవత్సరంలో కే సాయి సీఈసీలో 452 , బీసీ బాలికల గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు జి జ్యోత్స్న సీఈసీలో 483, బి హేమలత ఎంపీసీలో 465 మార్కులు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయా కళాశాల ప్రిన్సిపాల్స్ అధ్యాపకులు అభినందించారు.

# కార్పొరేట్ కాలేజీ లకు దీటుగా ఫలితాలు సాధించిన ఆదర్శ పాఠశాల

గరిడేపల్లి ఏప్రిల్ 24(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కార్పొరేట్ పాఠశాలలకు తామేమీ తక్కువ కాదని సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల నిరూపించింది.ఆదర్శ పాఠశాలలోని ఇంటర్ విద్యార్థులు 82.78 శాతం ఉత్తీర్ణతను సాదించినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సాయి ఈశ్వరీ విలేకరులకు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 71 మంది విద్యార్థులకు గాను 47 మంది, ద్వితీయ సంవత్సరంలో 97 మందికి గాను 92 మంది ఉత్తీర్ణత సాదించగా మొత్తంగా 82.73 శాతంగా నమోదయినట్లు తెలిపారు. కాగా ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఎ.దివ్య 418/470, బైపీసీ బి. సారిక 415/440, సీఈసీ జి.చంద్రకళ 429/500 ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో మోర్తాల జ్యోతి 979/1000, బైపీసీ కె.వినితా 889/1000, సీఈసీ న్.మౌనిక 817/1000 మార్కులు సాదించినట్లు తెలిపారు. 94.64శాతం ఉత్తీర్ణత సాధించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంకు చెందిన విద్యార్థినిలు 94.64 శాతం ఉత్తీర్ణతను సాదించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 37 మంది విద్యార్థినిలకు గాను 35 మంది, ద్వితీయ సంవత్సరంలో 19 మందికి గాను 18 మంది ఉత్తీర్ణత సాదించగా 94.64 శాతంగా నమోదయినట్లు పాఠశాల ప్రత్యేకాధికారి వై.శైలజ బుధవారం విలేకరులకు తెలిపారు. వీరిలో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో పి.మానస 398 / 470 మార్కులు, బైపీసీలోటి. నవనీత 387/470 మార్కులు సాదించగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బయ్య నవ్య 914/1000, బైపీసీలో డి. కావ్య 943/1000 మార్కులు సాదించినట్లు తెలిపారు. అయితే ద్వితీయ సంవత్సరంలో 94.7 శాతం, ప్రథమ సంవత్సరంలో 94.5 శాతం పలితాలు సాదించారన్నారు. కాగా మంచి మార్కులు సాదించిన విధ్యార్థినిలను పాఠశాల అద్యాపకురాళ్లు అభినందించారు.

# కెసిఆర్ పర్యటనకు మున్సిపల్ చైర్మన్ వర్గం దూరం

**కాంగ్రెస్లో చేరేందుకు బి ఎల్ ఆర్ అడ్డుపడుతున్నాడు అనటం అవాస్తవం రెండు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తాం**



మిర్యాలగూడ, ఏప్రిల్ 24, ( ప్రజా జ్యోతి ): మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా తాను, తమ వర్గం అంతా కెసిఆర్ పర్యటనకు దూరంగా ఉంటున్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. బుధవారం తన గృహంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కెసిఆర్ పర్యటనపై తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, కార్యక్రమం మొదలయ్యే సమయం వరకు తాము ఎదురు చూసామని అయినప్పటికీ ఏకపక్ష నిర్ణయాలతో సమాచారం ఇవ్వటం లేదని దానికి నిరసనగా తాను, తమ వర్గం నాయకులు, కౌన్సిలర్లు కెసిఆర్ కార్యక్రమానికి దూరంగా ఉంటున్నట్లు తెలిపారు. తాను పార్టీ మారుతానంటూ జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు. రెండు రోజుల్లో తమ వర్గం అంతా చర్చించుకుని భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. తాము కాంగ్రెస్ లో చేరేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అడ్డుపడుతున్నాడంటూ వస్తున్న ప్రచారం కూడా అవాస్తవమని, ఎమ్మెల్యేకు తమకు ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవని, వేరువేరు పార్టీలో ఉండటం వలన పార్టీ పరమైన అంశాలలో భేదాలు తప్ప ఎలాంటి వ్యక్తిగత భేదా భిప్రాయాలు లేవని అన్నారు. తన తండ్రి నుండి, ప్రస్తుతం తాను,తనతో కొనసాగుతున్న నాయకులందరూ గతంలో కాంగ్రెస్ కుటుంబ సభ్యులమే నని అన్నారు. కొన్ని కారణాల వలన అప్పట్లో టిఆర్ఎస్ పార్టీలో చేరాల్సి వచ్చిందని తెలిపారు. అందరి అభిప్రాయాలతో భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాన్ని వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య, ఖాదర్,కౌన్సిలర్లు అమృతం సత్యం, పత్తిపాటి నవాబు, విజయ్ భాస్కర్, మలగం రమేష్,శ్రీనివాస్, పత్తిపాటి విటి తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలపై దాడులు



**13 మంది మైనర్ బాలికలకు విముక్తి**
**ఇరువురి పై కేసు నమోదు**

మిర్యాలగూడ, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని వివిధ శాఖల దాడి జరిపి ఇటుక భట్టీలలో పని చేస్తున్న మైనర్ బాలికలకు ఒడిశా రాష్ట్రంలోనే పునరావాసం కల్పించే చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ చింత కృష్ణ తెలిపారు.



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ముత్తినేని కిరణ్, కుర్ర అశోక్ లు నిర్వహిస్తున్న గూడూరు గ్రామ శివారులోని ఇటుక భట్టీలపై ఆర్డీఓ జిశ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్. హరిబాబు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మంజుల, రూరల్ ఎస్ఐ కె. నరేష్ తదితర అధికారులు మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఇటుకబట్టిపై దాడి చేసి రాత్రి 11 గంటల వరకు విచారణ జరిపారు. భట్టీల్లలో పని చేస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన 13 మైనర్ బాలికలకు విముక్తి కల్పించి మిర్యాలగూడ పట్టణంలోని ఎస్సి బాలికల వసతి గృహంలో ఉంచారు. వసతిగృహంలో బాలికలను జిల్లా బాలల సంక్షేమ కమిటీ బుధవారం సందర్శించి బాధితులైన బాలికల వివరాలు సేకరించింది. అనంతరం కమిటీ చైర్మన్ కృష్ణ, సభ్యులు కొండా వెంకన్న, బి.కిరణ్, వెంకటరమణలతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ కనీస వేతనం నోచుకోని వెట్టికి గురైన బాలికలను ఒడిశా రాష్ట్రంలోని జిల్లా బాలల సంక్షేమ కమిటీకి అప్పగిస్తామని వారన్నారు. అక్కడ బాలికలకు పునరావాసం, విద్యా తదితర సౌకర్యాలు కల్పిస్తారని తెలిపారు. ఇటుక భట్టిల నిర్వాహకులకు ఇద్దరిపై రూరల్ పోలీస్ స్టేషన్లో కార్మిక శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారని తెలిపారు. తొలుత ఆర్డీఓ శ్రీనివాస్ రావు, తహసీల్దార్ హరిబాబు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.మమత బాలికలను పరామర్శించారు.

# పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

**క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో గట్టి నిఘా.**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో వెబ్ క్యాస్టింగ్ చేపట్టనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లపై బి.ఎస్.ఎన్. ఎల్,ఎస్.ఎన్.ఆర్. ఏజెన్సీ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1201 పోలింగ్ కేంద్రాల్లో లోపల వెబ్ క్యాస్టింగ్ అలాగే 187 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో బయట,లోపల భాగంలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.వెబ్ క్యాస్టింగ్ పనులు నిర్దేశించిన సమయానికి అందించాలని ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ అధికారిని ఆదేశించారు.అన్ని కేంద్రాల్లో వెబ్ కెమెరాల పర్యవేక్షణకు బి.ఎల్.ఓ,జి.పి.సెక్రెటరీలకు విధులు కేటాయించాలని సూచించారు.పోలింగ్ నిర్వహణలో భాగంగా వెబ్ క్యాస్టింగ్ సిబ్బందికి ఐ.డి కార్డులు అందించాలని సూచించారు.ఇప్పటికే అన్ని క్రిటికల్ కేంద్రాలపై గట్టి నిఘా ఉంచామని అలాగే సంబంధిత ఏజెన్సీ పోలింగ్ కేంద్రాల్లో పనులు చేపట్టాలని బి.ఎస్.ఎం.ఎల్ నెట్ నిరంతరం ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో నోడల్ అధికారి డి.పి.ఓ సురేష్ కుమార్,బిఎస్ఎన్ఎల్ డి.ఈ రవి ప్రసాద్,ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,ఎస్.ఎన్. ఆర్.ఏజెన్సీ మహేందర్, ఈడీఎం గఫ్ఫార్, తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌లోకి... బిఆర్ఎస్ జెడ్పిటిసి

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చేరిక**

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతున్నది. సంస్థాన్ నారాయణపురం మండల జెడ్పిటిసి వీరమల్ల భానుమతి, ఆమె భర్త జిల్లా టిఆర్ఎస్ నాయకుడు వీరమల్ల వెంకటేశం గౌడ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముద్దంగుల నరసింహ, ధనుంజయ గౌడ్, సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యకర్తల ఏఎన్ఎం శిక్షణ కొరకు కౌన్సిలింగ్ పద్ధతిలో సీట్ల కేటాయింపు



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):ఆరోగ్య కార్యకర్తల శిక్షణ కొరకు కౌన్సిలింగ్ పద్ధతిలో సీట్ల కేటాయింపు జరిగిందని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు.సమీకృత కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఏఎన్ఎం శిక్షణ కొరకు కౌన్సిలింగ్ అలాగే మెరిట్ పద్ధతి ద్వారా సీట్ల కేటాయింపు ఎంపిక కమిటీ చైర్ పర్సన్ బి.ఎస్ లత అదనపు కలెక్టర్ రెవిన్యూ,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ అనునయి అలాగే ఏఎన్ఎం శిక్షణ సంస్థల ప్రిన్సిపల్ లు,జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాల అధికారి డాక్టర్ పి వెంకటరమణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగినది.విద్యార్థులకు మెరిట్ మరియు కౌన్సిలింగ్ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఎంపిక ప్రక్రియ జరిగినదని అన్నారు.

# సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

**ఉపాధి హామీ కూలీలతో ఎం.డి జహంగీర్**



ఆలేరు, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): సిపిఎం పార్టీ తరఫున భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఉపాధి హామీ కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు అందజేశారు. ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలుసుకున్న ఆయన నిరంతరం ప్రజల సమస్యల కోసం కృషి చేస్తూ కార్మిక, కర్షక వర్గానికి మేలు చేసే విధంగా పార్లమెంటు లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విజయవంతం కావాలంటే ఎండి జాంగిర్ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉపాధి కూలీలకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు మిట్ట శంకరయ్య, వీరసర చంద్ర, బింగి చంద్రయ్య, వీర సారపు ఆంజనేయులు, చెక్కిళ్ల ఉపేంద్ర, మిట్ట పర్వతమ్మ, కే సత్తిరెడ్డి, లక్ష్మమ్మ, జూకంటి రూప, మడిపల్లి రమణ, బొప్పిడి పార్వతమ్మ, కురుమ సోమయ్య, మిట్ట చలపతి, ఆకుల నరసింహ, రత్నం తదితరులు ఉన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు నిర్వహణ

**ధరఖాస్తుల ఆహ్వానము**

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 24(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము ఆద్వర్యములో 01 మే నుండి 31 మే 2024 వరకు 14 సం లోపు వయస్సు కలిగిన బాల బాలికలకు ప్రాముఖ్యత కలిగిన కబడ్డీ,ఖోఖో,అథ్లెటిక్స్,వాలీబాల్,బాస్కెట్ బాల్ అలాగే ఇతర క్రీడల నందు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించబడునని జిల్లా యువజన,క్రీడల అధికారి కె.జగదీశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించుటకు ఉత్సాహవంతులైన వ్యాయమ ఉపాధ్యాయులు,సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని తెలిపారు.సూర్యాపేట జిల్లాలోని ఉత్సాహవంతులైన వ్యాయమ ఉపాధ్యాయులు అలాగ్ సీనియర్ క్రీడాకారులు వారు నిర్వహించదలిచిన క్రీడా వివరములు,గ్రామము,ప్రదేశము తెలియపరుచుచూ పూర్తి వివరాలతో తమ దరఖాస్తులను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు గల జిల్లా యువజన,క్రీడల కార్యాలయములో తేది:27-04-2024 లోపు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది.ఇతర వివరాలకు 9490023949 నెంబరుకు సంప్రదించగలరు.

# బీఎస్పీ పార్టీ నుండి సస్పెండ్ చేశాము



నార్కట్ పల్లి ఏప్రిల్ 24( ప్రజా జ్యోతి) బీఎస్పీ మండల ఉపాధ్యక్షుడు బక్కంటి గణేష్ ను వాటి నుండి ఎప్పుడో సస్పెండ్ చేశామని నార్కట్పల్లి మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్ అన్నారు. బీఎస్పీ పార్టీ పేరు చెప్పుకునే అర్హత అతనికి లేదన్నారు. రెండు సంవత్సరాలు ముందే పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. బి ఎస్ పి పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం సిద్ధాంతాలతో పనిచేసేవారు పార్టీలో లక్షల మంది ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను అమలు చేయలేక పోయిందని అన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన రాజపేట గురుకుల కళాశాల





రాజాపేట, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో ఇంటర్ ఫలితాలు రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలిచాయి. బుధవారం ప్రిన్సిపల్ విలేకరులకు వివరాలు తెలిపారు. మొదటి సంవత్సరంలో 69 మంది విద్యార్థులకు 68 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 98. 52 శాతం ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో 69 మంది విద్యార్థులకు 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 92.75 శాతం ఉత్తీర్ణత పొందామని చెప్పారు. ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో కొండే సుమంత్ 441 మార్కులు, దోసపాటి శివప్రసాద్ 437 మార్కులు, జీ. యశ్వంత్ 432 మార్కులు, బైపీసీ విభాగంలో తీగల చక్రి 423 మార్కులు, కత్తుల జలంధర్ 415 మార్కులు, ఏ. అమరేందర్ 393 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో భూష భాను ప్రసాద్ 952 మార్కులు, డి. వెంకటేష్ నాయక్ 932 మార్కులు, వి వేణు 918 మార్కులు, ద్వితీయ విభాగం ఎంపీసీలో ఎం హరీష్ 909 మార్కులు, టీ. నితిన్ 883 మార్కులు, సిహెచ్ ప్రకాష్ 878 మార్కులు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాలని తెలిపారు.వారిని ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# నాడు నేడు తెలంగాణకు ప్రధాన శత్రువు కాంగ్రెస్సే

**మాజీ సిఎం కేసీఆర్**
**అడ్డగోలు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్...**
**రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసింది**
**స్థాయి మరిచి మాట్లాడుతున్న సీఎం,మంత్రులు**
**బెదిరింపులకు,జైళ్లకు భయపడేది లేదు....కాంగ్రెస్ మెడలు వంచాలంటే 14 ఎంపి స్థానాలలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి - మిర్యాలగూడ రోడ్ షోలో కెసిఆర్**



మిర్యాలగూడ, ఏప్రిల్ 24, ( ప్రజా జ్యోతి ): 1956 నుండి నేటి వరకు తెలంగాణకు ప్రధాన శత్రువు కాంగ్రెస్సేనని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి మిర్యాలగూడ నుండి రోడ్ షో తో శ్రీకారం చుట్టిన ఆయన బుధవారం పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నీళ్లు నిధులు నియామకాలు అంటూ 15 సంవత్సరాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో తాము 9 ఏళ్లు అధికారంలో ఉండి గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చేశామన్నారు. సాగు తాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా అద్భుతంగా అందించామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 420 తప్పుడు వాగ్దానాలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తమ చేతగాని తనంతో ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిందని, ప్రాజెక్టులో నీళ్లు ఉన్న ఆయకట్టును ఎండబెట్టిన దద్దమ్మల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. తమ హయాంలో బడ్జెట్లో 16 వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతులకు రైతుబంధు రైతు బీమా లాంటి పథకాలు అందజేశామన్నారు. కానీ నేడు కాంగ్రెస్ హయాంలో రైతుబంధు, రుణమాఫీలో ఊసే లేదని అన్నారు. రుణమాఫీ అడిగిన రైతులను చెప్పుతో కొడతామంటూ మంత్రులు పేర్కొనడం వారి అహంకారానికి నిదర్శనం అన్నారు. చెప్పులు మీకే కాదు రైతులకు కూడా ఉన్నాయని, బందోబస్తుగా కూడా ఉంటాయని వారే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ప్రభుత్వం దాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం వహిస్తుందని, తమ పర్యటనలో భాగంగా విచ్చేస్తున్న సమయంలో ఆర్జాలబావి గ్రామం వద్ద రైతులు ధాన్యం కొనుగోలు చేయడం లేదని, సకాలంలో ఎగుమతి చేయటం లేదంటూ తమ గోడు వెళ్ళబోసుకున్నారనిఅన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి సక్రమమైన పాలన అందించాలంటే రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలలో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. తులం బంగారం ఇస్తానని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 3,500 రూపాయలుఅందజేస్తామని,నిరుద్యోగ భృతి అందిస్తామనిచేసిన వాగ్దానాలన్నిటిని తుంగలో తొక్కిందని అన్నారు.ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేసీఆర్ ను తిట్టడమే గేయంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి స్థాయి మరిచి జైల్లో పెడతామని, కింద పడేసి తొక్కుతామని, గుడ్లు పీకేస్తామంటూ మాట్లాడటం కాంగ్రెస్ వైఖరిని స్పష్టం చేస్తుందన్నారు. జైళ్ళ కు,నిర్బంధాలకు భయపడేవాడు కేసీఆర్ కాదని, ఉడుత బెదిరింపులకు బెదిరేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, నల్లమోతు సిద్ధార్థ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల భారీ మెజారిటీతో గెలుపు తద్యం

**పూస బాలమణి ఎంపీపి రామన్నపేట మండలం**



ామన్నపేట ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రి లక్ష్మి నర్సింహా స్వామిహాటీవెనలు తీసుకొని నామినేషన్ దాకాలు చేసిన శుభ సందర్భంగాహా శుభాకాంక్షలు అబినందనలు తెలియజేస్తూ ఎన్ ఎస్ యు ఐ నాయకుని నుంచి ఎంపీ గా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు తెచ్చే పార్టీ ఏదైనా ఉన్నదా అంటే అది కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తున్నాహారామన్నపేట మండలం లో కాంగ్రెస్ క్యాడర్ చాలా బలమైనది వేముల వీరేశంహామండలం నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీ ఇచ్చినమో అదేవిధంగా చామాలకు ఎక్కువ మెజారిటీ ఇచ్చే విధంగాహాకార్యకర్తలు నమ్మకంగా ఉన్నారు బిజెపి ది అసత్య ప్రచారలే పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి అభివృద్ధి చేసింది ఏమి లేదు దేశం బాగుపడాలంటే బడుగుబలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధీప్రధానిగా ఉండాలి. గతం లో ఎంపీటీసీ గా మా గ్రామాన్ని అన్ని విధాలుగా అభిరుద్ధి చేసిన మా నియోజకవర్గం నుంచి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అత్యధిక ఓట్ల మెజారిటీ ఇచ్చి గెలిపించుకుంటాం..

# రంగనాయక స్వామి బ్రహ్మోత్సవం పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమం



కోదాడ టౌన్ ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): కోదాడమండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని బుధవారం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ పొట్ట శ్రీ విజయ కిరణ్ కుమార్, చౌటప్పల్ సిఐ కామిశెట్టి సీతారాం లు ప్రారంభించారు. సుమారు 3 లక్షల రూపాయలతో 6000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లుగా తెలిపారు. దేవాలయ అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందు ఉంటామని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు బోర్ర మధుసూదన్ ,పాపిశెట్టి సత్యం, పోశం ఎర్రగుండ్ల, శంకర శెట్టి కోటేశ్వరరావు ,శామకూరి గురవయ్య, జంగం రామారావు, బత్తుల కోటయ్య ,పొట్ట ప్రసాద్, పిడమర్తి ప్రసాద్, కుంటి గొర్ల నాగభూషణం, ఆతుకూరి రమేష్ , భూక్య నారాయణ, భూక్య కోటి, జంగం గోపయ్య, వట్టికూటి శ్రీనివాస్, కాసాని రాంబాబు, వట్టే రామనర్సయ్య , పవన్ కళ్యాణ్ అభిమానులు,గ్రామ పెద్దలు యువత మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించిన ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి



కొండ మల్లేపల్లి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొర్ర తండా గ్రామ పంచాయతీకి చెందిన నేనావత్ లచ్చు నాయక్(30) కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.భార్య నేనావత్ మంజుల(24), ఇద్దరు పిల్లలు ఉన్నారు.అనంతరం విషయం తెలుసుకున్న కొండ మల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందచేసారు.అంతేకాకుండా మృతుడి భార్యకు జీవణాధారం కోసం ఏదైనా సంస్థలో ఉపాధి కల్పిస్తామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి సలహాదారు పసునూరి యుగేంధర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ కొర్ర లచ్చిరామ్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్,లక్ష్మీ పతి నాయక్,కొర్ర గణేష్, నరేందర్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్, గిరి, తదితరులు పాల్గొన్నారు...

# బరిగెల రమేశ కుటుంబానికి ఆర్ధిక వితరణ



రామన్నపేట ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: రామన్నపేటహా పట్టణ కేంద్రానికి చెందిన బరిగెల రమేశ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. పేదవాడైన రమేశ్ మరణంతో అతని పిల్లలు అమ్మానాన్నలు లేని అనాధలయ్యారు.హావిషయం తెలుసుకున్న రామన్నపేటకు చెందిన ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్తహాపాల్వంచ హరికిషన్ తనతోపాటు తన చిన్ననాటి మిత్రుల సహకారంతో సేకరించిన ఆర్థిక వితరణ మొత్తం 11,500 రమేశ్ కూతురు, కుమారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ చిన్నారులకు మేమున్నామనే భరోసా కల్పించడంహా జరిగింది. ఇందుకు సహకరించిన మిత్రులకుహాకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్రులు బొడ్డు భిక్షం, బొడ్డు శ్రీనివాస్, బావండ్లపల్లి సత్యం, నకిరెకంటి నర్సింహ, తిరుగుడు కృష్ణ, ఆకారపు నర్సింహ ,పొట్లపల్లి శ్రీధర్, కొత్తమాసు శ్రీను,హా మిర్యాల ఆనంద్, నర్సింహాచారి, గంగయ్య, వుగ్గె రమేష్, తదితరులు పాల్గొన్నారు